వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

ఆగస్టు 2 తేదీ మొదలు 8 తేదీవరకు

[లగ్నఫలములును జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాధుష్టుల ననుసరించి ఫలితములు మారవనుట గాన పరమ ప్రమాణములుగ నెందదాను.]

గ్రహస్థితి

రవి, గురువులు, (కటకం) చంద్రుడు (కటకం, సింహం, కన్య, తులా) కుజుడు (మేషం) బుధశుక్రులు (సింహం) శని (రేపు నుండి మిథునం)

ధరలు

గ్రహబల పరీక్షణాదుల ననుసరించి గ్రాయబడినవి. అనుసరణీయములు కావు.

పట్టు, ప్రత్తి, నూలు

పట్టు నిలిచియుండును. ప్రత్తివ్యాపారము ప్రోత్సాహకరము కాదు. వస్త్రములు, నూలు, 2,8 కొచ్చి 4 నుండి మరల కొంచెము తగ్గవచ్చును.

బంగారు - వెండి

చలామణి అస్థిరముగ నుండును. 5,8 తగ్గుటకు అవకాశం కలదు.

వాటాలు

చలామణి కొంచెము హెచ్చి 6 నుండి తగ్గును.

ధాన్యములు - ఆహారవస్తువులు

ధరలు అస్థిమితముగ నుండును. నూనె వస్తువులు కొంత ప్రోత్సాహకరముగా నుండి, వారాంతమున మరల తగ్గును. తెల్ల ధాన్యములు (బియ్యము మొ) స్వల్పముగ తగ్గవచ్చును.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో 4 వరకూ పరిష్కారాలూ, స్పెక్యులేషన్ తలపెట్టవద్దు. పొరపాట్లు కలుగడానికి వీలుంటుంది. భోజన శయన సౌఖ్యంకూడా సరిగావుండదు. ప్రయాణం వారాంతంలో చేయవలసియుండును. 5 నుండి శనిరాశివలన మీ మనస్సుకు స్థిమితం కలిగిస్తుంది. ఉత్తరప్రత్యుత్తరాలవల్ల లాభం, శుభవార్తకలుగుతుంది ఆర్థిక ఒత్తిడి సద్దుకో కలుగుతారు.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారం 5 నుండి శని రాశి చలనంవల్ల కొంతకాలందాకా పరిస్థితులుమందు గోచు, వెనుకనూయిగా కన్పిస్తై. అయినవారూ, మిత్రులూ, ముందు ముఖస్తుతి, వెనుక వేలు విరుపూ ఈవిధంగా వుంటుంది. ప్రపంచానికి నచ్చచెప్పడం మనతరమా? గమనించకుండా మీ పనుల మీరు చూచుకొండి. అన్నీ సర్దుబాటు అవుతై. ప్రయాణం ఆగుతుంది. 8 శుభవార్త. పరిష్కారం నూతన యత్నం లాభకరం.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో గ్రహబలం అంతా బాగా ది తృతీయ పర్యంతం వుండటంవల్లా, శని రాశిచలనంవల్లా, మీరు మీవృత్తి వ్యాపారాల్లో ఏమేమాచేయ సంకల్పిస్తారు. కాని కార్యక్రమంలో వుండడానికే సం హాలు కలుగుతై. డబ్బులు కనాలా కలుగుతుంది. ప్రయాణం 7 లోపల కలిగినా సౌఖ్యకరం కాదు. తల్లికి జబ్బుచేస్తుంది. స్వస్థ్యలేమను పరిష్కారాలు 4 తర్వాత తలపెట్టగర్దు.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో పరిస్థితులు చక్కగా గమనించండి మీరు ఏపనికీ పూనుకోవద్దు. శాంతంతో మంచియోచనలు చేస్తారు. డబ్బు కసాలా తిస్తుంది. కుటుంబంలో శుభప్రసాదనలు కలుగుతాయి. భార్యకేపు మట్టాలు వస్తారు. ప్రయాణం, 2 తర్వాత లాభించదు వ్యాపారంలో 6, 7 తేదీల్లో లాభం కలుగుతుంది. స్పెక్యులేషన్ కొంత లాభకరం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో ధనరాజ్యాధిపతులు లగ్నంలో వుండడంచేత లగ్నాధిపతి వ్యయం లో చేరినా, అన్నివ్యవహారాలూ అనుకూలంగా చక్కపెట్టుకో కలుగుతారు. ప్రయాణానికి 3 4 తేదీలు అనుకూలం. 6 7 తేదీల్లో మనస్సు స్థిమితంగా వుండకపోడానికీ, లెక్కల్లో పొరపాటులకు వీలుంది. క్రిందివారల్లపై కన్నువుంచండి. 8 యత్నజయం. శుభవార్త.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో మీవ్యవహారాలను అత్యంతనైపుణ్యంతో మీ ఆప్తులద్వారా నెరవేర్చుకోడం అవసరం. లగ్న ద్వితీయాధిపతులు భాగ్యరాజ్యాధిపతులై వ్యయంలో వుండి 5 నుండి వ్యయాధిపతిచే చూడబడడం పొంపొట్లకు కారణం అవుతుంది. త్వరపడి ఏపరిష్కారాలూ ఈవారంలో ముగించకర్దు ప్రయాణం, నూతనయత్నం 6 లాభకరం.

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో పంచమాధిపతి భాగ్యంలో ప్రవేశించడం శుభసూచకం. అయినా వ్యయాధిపతి లాభంలో ప్రవేశించినదాకా మీవ్యవహారాల్లో పూర్తిగా స్థిమితం ఏర్పడదు. నూతనయత్నం ముఖ్యపరిష్కారాలూ 5. 6 7 తప్ప లాభకరం. ఆతేదీల్లో అనావాగ్యానీ, ముఖ్యకార్యక్రమంలో ఆటంకాలు కలగడానికి అవకాశంవుంది. ప్రయాణం 8 తప్ప సాగదు. 3,4 ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల లాభం.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో గ్రహబలం 8 తప్ప యత్నకార్యసాధనకు అనుకూలంగావుంది. అవకాశాన్ని వినియోగించుకోండి. వృత్తివ్యాపారాల్లో, ఉద్యోగంలో, స్పెక్యులేషన్లో, లాభసూచనలున్నై. ప్రయాణంమాత్రం ఆగుతుంది. ఎక్కువగా పుస్తకాలు చదువుతారు. కళాకర్షణ కలుగుతుంది. ఆరోగ్యం 2,8. బాగావుండదు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈవారంలో ముఖ్యవ్యవహారమువల్ల కలిగే ఆందోళన కొంత తగ్గుతుంది. కాని ముందువెనుకలు గమనించకుండా పనిచేయవద్దు. డబ్బుకసాలాకలిగినా సమయంలో పనోయం కలిగి సద్దుకోకలుగుతారు. పరిశోధనా యత్నాలకు ఆటంకాలు కలుగుతై. చదువు సాగదు. ప్రయాణం నెరవేరదు. స్పెక్యులేషన్ కొంత లాభకరం.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1.2 పాదాలు)

ఈవారంలో గ్రహబలం మీకు వృత్తివ్యాపారాలు ఉత్సాహంతో సాగించడానికి, పరోపకారకార్యాలూ, సామాజికవ్యవహారాలూ నైపుణ్యంతో జరుపడానికి అనుకూలిస్తుంది. ప్రయాణం 2 తర్వాత జరుగగల అష్టమంలో శుభగ్రహబలం, స్పెక్యులేషన్లో లాభం కలిగిస్తుంది. చదువు స్థిరపరిష్కారం ఆపండి. 8 శుభవార్త.

కుంభం

(ధనిష్ఠ 3.4 పాదాలు, శతభిషం, పూర్వభాద్ర 1. 2. 3. పాదాలు)

ఈ వారంలో గ్రహబలం బాగావుండడంచేత ముఖ్యవ్యవహారాలన్నీ పట్టుదలతో సాగిస్తే అనుకూలం అవుతాయి. అయితే తర్వాత పంచమ శని (లగ్నాధిపతి) అష్టమ చంద్రుడూ, యత్నకార్యాలకు కొంతఆటంకం కలిగిస్తారు. ప్రయాణం 3, 4 లో లాభకరం. సోదరులలో తగాదాలు కలుగుతాయి. స్థిరాస్తి పరిష్కారం లాభకరం.

మీనం

(పూర్వభాద్ర 4 పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

ఈవారంలో మీరు వ్యవహారాలూ, పెట్టుబడి పరిష్కారాలూ తొందరగా కన్పించవచ్చు. కొంత ఆలస్యం అయినా త్వరపడకర్దు. ఉద్యోగం విషయం కలిగిస్తుంది చదువుకూ, పరిశోధనయత్నాలకూ ఆటంకాలు కలుగుతై. కుటుంబస్థితి క్రిందటివారాన యుంటుంది. వినోదాలకూ, విహారాలకూ కర్చు ఎక్కువౌతుంది. ప్రయాణం 6, 7 కొంత లాభకరం. నూతనయత్నం మానుకోండి.

బాలామృతం

బలమైన బిడ్డలకు పుష్టియును, బలమును ఆరోగ్యమునిచ్చును.

ధర బుడ్డి 1 కి రు 0-12-0

క్యాటలాగుకావలసినవారు ఈక్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మదరాసురాజధాని ఏజంట్లు:—

దామోదర్ అండు కంపెనీ,
113 సైనప్పనాయకన్ వీధి, మదరాసు.

జండు కంపెనివారి ఔషధములన్నియు, ఎల్లచోట్లయందు జండు ఏజెంట్లవద్దనే దొరుకును.

మదనమంజరి మాత్రలు

ధాతుక్షీణత, మలబద్ధకం, స్వప్నస్ఖలితము, బలికి ఉత్కృష్టమైన గుణమును యిచ్చును. వీర్యమును అధికపరచి, దేహమునకు ఉత్సాహము కలిగించును. డబ్బీ రు. 1/-

మదనమంజరి ఫార్మసి, 184 సైదాపేటలు, మద్రాసు.

సత్తి ఏజంట్లు:—డి. ఆర్. నాజాకెట్టి.
గుంటూరు ఏజంట్లు:—లక్ష్మి మెడికల్ స్టోర్సు.
గుంటూరు:—ఇండియన్ మెడికల్ స్టోర్సు, మెయిన్‌రోడ్డు.
కైకలూరు ఏజంట్లు:—శ్రీ కోదండరామ ట్రేడింగు కో.
కావలి ఏజంట్లు:—ఓరియంటల్ స్టోర్సు.

ప్రచారము

[శ్రీ కొడవటిగంటి కుటుంబరావు]

జనసామాన్యానికి ప్రబోధంచేసి, వారిలో ఒకవిధమైన చైతన్యం రేపి, ఆచైతన్యంవల్ల ఫలానిప్రయోజనం సాధ్యమవుతుందని సూచించేది ప్రచారం.

ఈ నిర్వచనంలో నాలుగుముఖ్యాంశాలున్నై. వాటినిసరించి తెలుసుకుంటేగాని, ప్రచారంగురించి సరిఅయినజ్ఞానం కలగదు.

1. జనసామాన్యం

నిత్యజీవితంలో మనమందరమూ అప్రయత్నంగా ప్రచారం చేస్తున్నవాళ్లమే. మనం రోజూ అనే మాటలలో ఒకవాక్యమైనా కొంతమందికి ప్రబోధంగా పని చెయ్యవచ్చు; అవిధంగా పనిచేసినవారిలో కొందరికైనా చైతన్యం కలగవచ్చు; ఆ చైతన్యం కలిగినవారిలో కొంతమందికైనా ఫలప్రాప్తి కలగవచ్చు. ఒకగ్రంథంమీదగాని, సినిమాచిత్రంమీదగాని, ఒకముందుమీదగాని మనకు సరి ఏర్పడినప్పుడావిషయం ఎంతమందితోనో చెబుతాం. మనం చెబుతుండగా విన్నవారిలో కొందరికైనా వాటిమీద అభిలాష పుట్టుతుంది. వారిలో కొందరైనా తమ యభిలాష తీర్చుకుని ఏదో ఒకఫలితం — మనం పొందినదానికి భిన్నమైనప్పటికీ—పొందుతారు.

అయితే యథార్థమైన ప్రచారం ఇంతే అస్పష్టంగా ఉండక, సామాన్యంగా జనసామాన్యానికే గురిచెయ్యబడుతుంది. రాజకీయసాంఘికప్రచారాలు తప్పనిసరిగా జనసామాన్యానికే గురిచెయ్యబడుతై. ఏలెక్షనులు మొదలు రాజకీయవిప్లవాలవరకూ జనసామాన్యం చెయ్యిచేసుకుంటేగాని సాగవు. రాజు లూరేగేది జనసామాన్యంకోసం. రాజకీయవేత్తలు ఉపన్యాసా లిచ్చేది జనసామాన్యంకోసం. ఆఖరుకు సినిమాచిత్రాలుకూడా జనసామాన్యంకోసమే తియ్యబడుతున్నై.

ప్రచారం జయప్రదం కావాలంటే జనసామాన్యానికి గురిగా తగలాలి. నూటికి ఒకపాలుకూడా అక్షరాస్యతలేని జనసామాన్యానికి పత్రికలలో చేసే ప్రచారం అంటగుతిండికేలేని జనసామాన్యం ప్రచారాన్ని కోరనేలేదు. మన సంఘంవంటి సంఘంలో ప్రచారం సఫలం కావాలంటే అది ఉత్తేజంగా లభించటమే కాక, నిరక్షరుకుక్షయితం తగిలేరూపంలో ఉండాలి.

2. ప్రబోధం

జనసామాన్యంలో అశిక్షితుడైన వైతన్యాన్ని లేపటానికి ప్రబోధం అవసరం. ప్రబోధం జ్ఞానాన్ని పెంచుతుంది. ప్రబోధంద్వారా జనసామాన్యానికి తెలియని విషయాలు కొన్ని తెలుపుతుంది. కులాలు స్వార్థంద్వారా ఏర్పడ్డవనో, వితంతువులు మళ్లీ పెళ్లాడితే సంఘం చెడిపోతదో, దారిద్ర్యానికి మూలకారణం పెట్టుబడిదారీ అనో, యుద్ధప్రయత్నానికి తోడ్పడితే నిరుద్యోగసమస్య పరిష్కారమవుతుందనో తెలియనివారందరికీ ప్రచారం తెలియచేస్తుంది.

దురదృష్టవశాత్తూ ఈప్రబోధం సత్యంతో కూడుకుంటేనే సఫలమవుతుందనీ, అసత్యప్రబోధం విఫలమవుతుందనీ లేదు. ఆర్యులకంటె అనార్యులు తక్కువగా పుట్టినవారనీ, నీగ్రోలకంటె అమెరికనులు ఎక్కువగా పుట్టినవారనీ, బ్రాహ్మణులకంటె శూద్రులు తక్కువగా పుట్టినవారనీ అసత్య ప్రచారం జయప్రదంగా జరుగుతున్నది. అయినా ఒకటి చెప్పవచ్చును, ప్రచారం అంతర్జాతీయ రాజకీయ సాంఘిక ఆయుధంగా పరిణామం చెందినట్టయితే కాలక్రమాన సత్యప్రబోధం అసత్యప్రబోధాలను జయించి తీరుతుంది. చరిత్రలో జయప్రదంగా సాగిపోయిన అసత్యప్రచారం సత్యప్రచారంయొక్క పోటీ ఏమాత్రమూ లేకపోవటంవల్ల సాగగలిగింది. అకారణంగేక ప్రపంచంలో సత్యప్రచారం తమసూత్రంగా సాగితేగాని, ప్రచారం అంతర్జాతీయ సాంఘిక రాజకీయ పనిముట్టుగా పరిణామం చెందలేదు.

మరొక ముఖ్యవిషయ మేమంటే జనసామాన్యం ప్రచారాన్ని స్వీకరించిన కొద్దీ వారి సాంఘికజ్ఞానం పెంపొందినకొద్దీ అసత్యప్రచారాన్ని జనసామాన్యమే బహిష్కరించి నిరోధించగలుగుతారు.

3. చైతన్యం

ప్రచారంప్రబోధం ఇవ్వటమేగాక, జనసామాన్యంలో కార్యరూపానికి కర్తృత్వ చైతన్యం కలిగించగలిగినప్పుడే విజయమవుతుంది. శాస్త్రగ్రంథాలలో ఉండే పాండిత్యజ్ఞానం చైతన్యం కలిగించలేదు. వేదాంతసంబంధమైనజ్ఞానం చైతన్యాన్ని చంపుతుంది కూడానూ. ఒకప్రయోజనానికి బానిసత్వమే చైతన్యాన్ని కలిగించగలుగుతుంది. ఆదే సాంఘిక ప్రయోజనం గల జ్ఞానంకూడానూ.

అయితే చైతన్యంతో ఒక చిక్కున్నది రాజకీయరంగంలో మరీమా జనసామాన్యం అధికమైన హక్కులకోసం కార్యరంగంలోకి దిగటం చేర్చుకున్న తరవాతి కొన్ని హక్కులతో తృప్తిపడి కార్యరంగంనుంచి విరమించదు. జనసామాన్యంచేతిలో పరిమితమైన హక్కులు మాత్రమే ఉండాలనే సిద్ధాంతంగల అధికారవర్గాలు విరివిగా ప్రచారం సాగించలేవు. ఒకవేళ తప్పనిసరి అయినప్రచారం సాగించినా, ప్రచారం సాగుచున్నకొద్దీ దానివెంట అడ్డివెన్నల సంఖ్యకూడా పెరుగుతుంది.

ఒకప్రయోజనం ఆశించి సాగినచైతన్యం ఆప్రయోజనాన్ని సాధించలేకపోయినప్పుడు విషమించి విప్లవం తెస్తుంది.

ప్రచారంకలిగించే చైతన్యానికి గట్టి పునాదిఉండాలి. ప్రచారంయొక్క ఆఖరు ఉద్దేశం చైతన్యంకలిగించటమే అయినప్పటికీ, సాంఘికపరిణామానికి పనిముట్టుగా పనిచేసే ప్రచారం జనసామాన్యానికి కొంత అవసరమైన జ్ఞానాన్ని ఇచ్చిగాని, చైతన్యం రేపరాదు. పునాదిగట్టిగా లేని చైతన్యం ఎండుగడ్డిమంటవలె అంతలో చల్లారుతుంది. ఆకారణంచేత ప్రచారం సాగించేవారికి దూరదృష్టి ఉండాలి. నిన్నటివరకూ ప్రజలలో ఒకవిధమైన అభిప్రాయాలు ప్రచారం చేస్తూ ఈనాడు అకస్మాత్తుగా వాటికి విరుద్ధమైనజ్ఞానం ప్రచారంచేసి చైతన్యం తెప్పించాలని చూడటం పొసగదు. దూరదృష్టిలేని నష్టం సత్యప్రచారంచేసేవాడికన్న అసత్య ప్రచారం చేసేవాడికిజాస్తి. నాజీ అసత్యప్రచారం పనకమారదృష్టి ఉండటం హిట్లరుకు లాభించింది

4. ప్రయోజనం

ప్రచారానికి ప్రయోజనం ఆఖరుది. ప్రచారంసాగించేవారు ప్రజాహితవర్గానికి చెందినవారయితే తప్ప ఈ ప్రయోజనం తమస్వార్థానికి అన్వయించే విధానంమాసుకునిగాని ప్రచారం సాగించరు. ఒక్కొక్కప్పుడు ప్రజలహక్కులు పాలకవర్గానికి అంతరాయంగా పరిణమించినప్పుడాహక్కులను శాసనంద్వారా ఉపసంహరించే ప్రయత్నంజరుగుతుంది.

"In June 1927 a Conservative Government suddenly announced ...a Bill which would pupchete political power of the hereditary purs..." —Leonard woolf (After the Deluge)

కనుక యథార్థమైన ప్రజాపరిపాలన లేని దేశాలలో ప్రచారం గోముఖవ్యాఘ్రంవలుగా పనిచేసుంది.

ప్రచారంయొక్క పరిణామం

మానవసాగరికతలో ప్రచారం కొత్త విషయం కానప్పటికీ మానవచరిత్రలో దానికి సరిఅయినస్థానం లభించలేదు. పైవర్గాలవారు తక్కువవర్గాలను అధికారత్యాగ నిరాగంచగలిగిన వాతావరణంలో ప్రచారం పరిణామం చెందలేదు. సామాన్యమానవుడికి వ్యక్తి స్వాతంత్ర్యం లభించినప్పుడే ప్రచారానికి సరిఅయిన ప్రాముఖ్యం ఏర్పడుతుంది.

అసంఖ్యాకులైన మానవులు ఒకేసారి ఒకే విషయమై ఆత్మనిగ్రహంచేసుకుని ఉమ్మడి ప్రయత్నం సాగించేటట్టుచేయటానికి ప్రచారం ఎంతగా ఉపకరిస్తుందో ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నాం. కాని దీనిఉపయోగం వల్ల అంతర్జాతీయసమస్య లెంతసులువుగా పరిష్కారమవుతవో, ఇది ఎటువంటి వాతావరణంలో సక్రమపరిణామం చెందుతుందో బాగా గ్రహించినవారు కనిపించటంలేదు.

యుద్ధాల్లో ఓడూ గెలుపూ జనసామాన్యంయొక్క దీక్షమీద ఆధారపడిఉన్నదని మనంఎంతో ప్రయాసపడి తెలుసుకున్నాం. ప్రచారమే కనక అంతర్జాతీయరాజకీయ సాంఘిక ఆయుధంగా పరిణమించటానికి అవకాశం దొరికినట్టయితే, అసలు యుద్ధాలే జరగటానికి వీలులేదని మనం తెలుసుకోలేదు. ఒక అంతర్జాతీయ నైతికదృష్టి అమలులోఉండి, ఆదృష్టికి అనుగుణంగా హిట్లరు మీద ప్రచారంసాగించి ఉండినట్లయితే—ఈనాడు మిత్రమండలివారా రింత క్రోధపడి ఈ భయంకరమైన యుద్ధం చెయ్యవలసిన అవసరం లేకపోను.

గ్రంథస్వీకారం.

పల్లెటూరి పేదలకు

కర్త : లెనిన్. అనువాదం శ్రీ కంభంపాటి సత్యనారాయణ (జూనియర్). ఖరీదు ఎనిమిదణాలు.

* * *

సోవియట్ యూనియన్‌లో జాతులసమస్య

కర్త : మొహిబల్ హుసేన్. అనువాదం శ్రీ దర్శి సుభద్రమ్మ. ఖరీదు అయిదు అణాలు. పై రెండూ ప్రజాశక్తి కార్యాలయం బెజవాడ ప్రచురణలు.

* * *

(శ్రీ) రాజా భుజంగరాయని నిర్యాణం

మహాకవియు, సాహిత్యపోషకుడును, పరమ శాంతిమూర్తియు నగు శ్రీ రాజా మంత్రిప్రగడ భుజంగరావుగారి నిర్యాణమును గూర్చి తన్మిత్రులు, ఆశ్రితులు, పరిచయులు మొదలగువారి సానుభూతి, స్మృతి రచనల సంపుటము.

* * *

సారస్వతోద్యానపుష్పమంజరి

[సంపాదకులు, విమర్శక విద్వాన్ అకొండి వేంకటశాస్త్రిగారు, తిరుపతి. విస్తరులిల్లా]

ఋగ్వేదంలో దేవతలు—౮

అదితి

శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి

అదితి అంటే వినాశనము అని అర్థము. అనవచ్ఛిన్న స్వారాజ్యకారిణి. అనాగాస్త్వమే అదితిత్వమని ఋగ్వేదం 7.51.1 లో ఉన్నది. మాతృదేవతయైన ఈమె ఆరోజుల్లో శాక్తేయుల ఉపాస్య దైవతము. పాపరాహిత్యమును బంధవిముక్తిని ఋషులీమెనుంచి కోరేవారు. బద్ధుడైన దొంగను విడిపించురీతిగా (8.67.14) స్తోత నీమె పదలించాలి. ఈమెపుత్రులైన ఆదిత్యులలోగూడా ఇదే ముఖ్య లక్షణము. తేజోరూపిణిగూడా నీమె. ఉషస్సు లీమె సేనలు. జ్యోతి నివ్వమని ఋషులు ప్రార్థించారు (4.25.8) ఈ తేజస్సు అపరిచ్ఛిన్నము, అమర్త్యము, దేశకాలాద్యవచ్ఛిన్నరాహిత్యత, అత్యుత్తమనైతికపాలన, పురుషాతీతజ్యోతిర్విశిష్టత లీమె ముఖ్య గుణములను నెల్లడించుచున్నవి. సర్వవ్యాపిణియైన ఈమెయే సర్వమునున్నూ—

"అదితిర్ద్యౌరదితి రంతరిక్షం
అదితిర్మాతా సపితా సపుత్రః
విశ్వేదేవా అదితిః
పంచజనా అదితిర్జాతా మదితిర్జనిత్వం"
(1.89.10)

ఈమెకు భౌతికస్వరూపమే లేకపోవుటచే ఋషులాయుదంతమును స్మరించలేదు. ప్రకాశార్థము కలిగిన 'దేవి' శబ్దముతో నీమెను తరచుగా ఉద్దేశించినారు.

"ఉరుస్వచా అదితిః" (5.46.6) అనీ, "ఉరుప్రజ, ఉరుచీ" (8.56.12) అనీ ఈమె సర్వవ్యాపకత్వాన్ని ప్రస్తుతించారు. ఈఅదితి, "మాతా రుద్రాణాం, దుహితా వసూనాం, స్వసాదిత్యానాం, అమృతస్య నాభిః" (8.90 15) అని కొనియాడబడినది. ఆదిత్యుల తల్లియైన ఈమె, వారి సోదరికూడ. ఇది కేవల భావనాఫలితము, లేక మాతాపుత్రాది సంబంధవ్యవస్థల కతీతమైనదే దైవతము. పౌరాణికకాలంలో ఈమె దక్షుని పుత్రిక, దేవతలతల్లి, విష్ణుభార్యయని వాజసనేయసంహిత (29.60) కాని

"అదితేర్దక్షో అజాయతదక్షా ద్వదితిఃపరి
అదితిర్హ్యజనిష్ట దక్ష యాదుహితాతవ
తం దేవా అన్వజాయంతభద్రా అమృతబంధవః"

అను ఋగ్వేద (10.72.4,5) పంక్తులను పరిశీలించగా ఈమె దక్షునిత్ల, పుత్రికయని తేలగలదు. ఇచ్చట చెప్పబడినది కేవల మానవ నిష్ఠబాంధవ్యముకాదు. కేవల తత్త్వార్థమే యుక్తము. (కుమారస్వామిగారి 'ఫిజాలాజికల్ క్రోత్తపంథా' అనే పుస్తకము పరిశీలించుడు). పాపులీమెనుంచి దూరముచేయబడుతారు (10.87 18) కేవలజ్ఞాన స్వరూపుడు, జ్ఞానప్రచోదకుడునైన సవితృదేవుని అదితిస్తుతించునన్నారు (7.38 4) అట్టి అదితియొక్క 'ఋతీవృధమైన జ్యోతి అవధ్యము' (7.82 10).

దితి అని ఇంకొక దేవత ఉన్నది. ఈమె అదితికి వ్యతిరేకి. సృష్టితోకలసి, గృహసౌఖ్యానికి, మాతృభాగ్యతలకు ఆదర్శమైన పృథివి. ద్యావాపృథివీదేవతలు సర్వజగత్తుకు తలిదండ్రులు. ఆదర్శప్రాయమైన వనుపు, స్త్రీ, జ్యోతిష్కారిణియైన ఉషస్సు మృదుమధుర వాక్యనతి, స్థిరకారిణి. వాగ్దేవతేసర్వవ్యాపిని, ఈద కాంతిర్వస్త్రి ఈమెను.

"దేవీంవాచమ జనయంత దేవాస్తాం విశ్వరూపాః పశవోవదంతి సానోమంద్రేష మూర్జందుహా సా ధేనుర్వాగస్మాను పసుష్ట్వైతు" (8-8-11)

అని స్తుతించారు. వైదికసరస్వతితో నీమె తర్వాతికాలములో సైక్యమైనది.

"అంబితమే, నదీతమే, దేవితమే సరస్వతి" (2-41-16), సరస్వతీనదీతీరము సరస్వతి, భారతీదేవతల కిష్టస్థానము. ఈమె "చోదయిత్రీసూనృతానాం, చేతన్తీసుమతీనాం" (1-3-11) అని కొనియాడబడినది. విద్యుద్దుహితయైన ఈమె ఇంద్రుని కెంతోసహాయముచేసినది. వాజసనేయసంహితలో సరస్వతి అశ్వినులభార్య (19.12) శతపథ (3.9.1.7), వితరేయ (3.1.10) బ్రాహ్మణములలో సరస్వతి వాగ్దేవత లోకరుగానే వ్యవహరింపబడినారు. సరస్వంతుడనే దేవత కూడా కనబడుతున్నాడు. ఇతడే పాపాంధపాతని కొందరి మతము. జగత్తులో వైక్యప్రతిపాదనకు వాగ్దేవత ఆధారమున్నది. సరస్వతి, లక్ష్మి, దుర్గలనే త్రిమూర్త్యాత్మకమైన శక్తికి బీజము లీవాగ్దేవతలో నున్నవి. ఈమె సర్వాంతర్యామి యని ఋషులు 10.125 సూక్తములో చక్కగా నెల్లడించారు.

పురంధి దేవతను భగ, పూష, సవితృ, విష్ణు, అగ్ని దేవతలతో పేర్కొన్నారు. అవెస్తాలో నీమె భాగ్యదేవత. కాని ఈమె చైతన్యకారిణి. ధిషణాదేవత బుద్ధిప్రచోదని. ఇడా, బృహద్దివా, రాకా, సినీవాలీ, పృశ్నీ త్వాష్ట్రాది దేవతలు చాలాఉన్నారు. ఈ దేవతలందరిలోనూ ప్రధానులు అదితి, వాగ్దేవతలు. వీరి ననుసరించియే ఇతరులు బయలుదేరినారు.

మన్యు, శ్రద్ధా, అరమతి, సూనృతా, అసునీతి, నిర్ఋతి, కామ, కాల, స్కంధ, ప్రాణాదిదేవతలుకూడా తత్తద్వ్యాపారానుసారముగా వైదికయుగంలో ప్రవేశించినారు.

ప్రకటన

మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహిత వగయిరా గ్రంథములు మావద్దను - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరుకును. కేట్లాగు ఉచితము. అడ్రసు:—

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి (M. S. M. Ry)
తూర్పు గోదావరిజిల్లా.

ఈ కాలంలో చాలా అమూల్యం

యుద్ధం కొత్త విలువలు సృష్టించింది. అది యెక్కడనుంచి వచ్చిందో అక్కడ యిబ్బందులు పుట్టగావున్నవి అని మనం అంటూవుండే వస్తువులు, యీనాడు—'యీ కాలంలో యివి చాలా అమూల్యం' అనే స్థితికి వచ్చాయి. లోటుపాటు, కెరోసిన్ దగ్గిపు విద్యులు పాడేసి, యెక్కడలు నీడ్గ పోస్తూవున్నాడన్నా, కిరసనాయిలు పీపాపై నూరా యెగిరగొట్టి దానిలో యెక్కడనాబుతూ వున్నాడనినా, యిపుడు మనము దూరం పూరుకోలేము. గ్రామములలో ఎక్కువ దారెల్పుతో—తమత్కాలంగా నిన్న వంతెనలు చేయదాన్నికూడా యిప్ప యెంత మాత్రమూ ప్రోత్సహించ వీలులేదు.

ఎక్కువ పీపాలు యెంచితైతే యేర్పడినదో—అప్పుడు వున్నంత కాలమూ—అది ఆదనే పనిచేయాలి కావాలి. అందువల్ల తమకు వాడేవారు, వాడని యెంచవరకు తామ కష్టపడుచ పిలుగంతో అంతవరకూ కష్టపడుతారు.

పెట్రోలు దగ్గిపు మున్నగువాటి నన్నింటిని యిప్పుపర్తలుంచా చెట్ల లగుంటంతా అపరిశుభ్రముకాకుండా వుండే పాగిన కష్టమయేపనిని—పెట్రోలియం సరఫరాలు చూచే వారందరని బర్మా-షెల్ ముఖ్యంగా కోరుచున్నది.

కాళీలను అతిశీఘ్రముగా వాపసుచేయండి

కాళీలను అతిశీఘ్రముగా వాపసు చేయండి

BSGK 577G

బర్మా - షెల్ ప్రకటన

సంతానము తప్పక కలుగును

మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతాన భిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో యేడుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డరును యీ క్రింద అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.